# చదువు చదువు చదువు

పల్లవి : చదువు చదువు చదువు ..2..
చదువే మనకు ఆరంభం - చదువే మనకు ఆరాధ్యం
చదువే మనకు ఆద్యంతం - చదువే మనకు ఆధారం ..చదువు..

చరణం: ఆది నుండి నేటి వరకు - ప్రతి ఒక్కరి బాట చదువు
చిన్న నుండి పెద్ద వరకు - ప్రతి ఒక్కరి మాట చదువు
పురిటి నుండి పాడె వరకు - ప్రతి ఒక్కరి పాట చదువు
మధ్యనున్న జీవితాన - లేని క్షణము ఏది చదువు?
లేని క్షణము ఏది చదువు? ..చదువు..

చరణం: అఆఇఈ అనుకుంటూ - అక్షరాలు దిద్దు చదువు
అమ్మ ఆవు ఇల్లంటూ - జీవితాన్ని చూపు చదువు
సుఖమయ జీవన దిశగా - సాగుతోంది సైన్సు చదువు
ప్రగతి పథం లక్ష్యంలో - లేని అడుగు ఏది చదువు?
లేని అడుగు ఏది చదువు? ..చదువు..

చరణం: శ్రద్ధ ఉంటే చదువు సాగు - చక్కగా సాగుతుంది
చేదు వ్రేళ్ళు అయినా భలే - తియ్యని పండ్లిస్తుంది
చక్కగా చదువుకుంటే - మంచి కొలువు వస్తుంది
బంగరైన చదువు కన్న - మిన్నయైనదేముంది?
మిన్నయైనదేముంది? ..చదువు..

చదువుతో జయిస్తా .......... చదువుతో గెలుస్తా ..2..
చదువుతో సాధిస్తా ........... నే చదువుతో సాధిస్తా
నే చదువుతో సాధిస్తా
నే చదువుతో సాధిస్తా

రచన
వి.నాగమూర్తి

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com